01ATP09F_01ATP09F.qxd 09-09-2025 PM 11:07 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 10 సెప్టెంబర్ 2025 పేజీలు : 04


# అనంత ప్రజలపై చంద్రబాబు చల్లని చూపు చూసేనా




- పి-4 తరహాలో పని చేస్తున్న ఆర్డిటి సమస్యపై స్పందించేనా..
- హంద్రీనీవా కింద పిల్ల కాలువలు, సాగునీటి పరిస్థితి ఏంటి..?
- జెండా మోసిన మా పరిస్థితి ఏంటంటున్న టిడిపి కార్యకర్తలు
- గత ఫిబ్రవరిలో పనులు చేసిన ఉపాధిహామీ పనులకే బిల్లుల పరిస్థితి ఏంటి..?
- నేడే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాక
- సభకు భారీ జన సమీకరణకు మంత్రులు, ఎమ్మెల్యేలు కసరత్తు




అనంతపురం సభ ప్రారంగణం ఏర్పాటు చేసిన దృశ్యాలు









**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలోని నలుమూలల నుంచి ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు ఇతర టీడీపీ నేతలందరూ బుధవారం అనంతపురంలో జరిగే సూపర్‌సిక్స్ –సూపర్‌హిట్ విజయోత్సవ సభకు రానున్నారు. ఈ సభలో లక్షలాది మంది తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ఇతర వర్గాలు హాజరయ్యే విధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కుస్తీ పడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి జన సమీకరణకు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, రెవెన్యూ అధికారులు భారీ కసరత్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేశామని అనంతపురం సభ ద్వారా కూటమి ప్రభుత్వం చెప్పేందుకు సిద్ధమైంది. వామపక్ష పార్టీలు సూపర్ సిక్స్ పథకాల్లో అరకొర చేశారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా చేయలేదని, మీరిచ్చిన హామీలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని విమర్శనాత్మకంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రైతులు, ఇతర వర్గాల వారికి చంద్రబాబు సర్కార్ మోసం చేసిందని, సూపర్‌సిక్స్ పథకాలు సరిగా అమలు చేయడం లేదని వైసిపి నేతలు కూడా విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో కడప మహానాడుకు రెట్టింపు స్థాయిలో 10వ తేదిన సూపర్ సిక్ స విజయోత్సవ సభను 3.5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు గత వారం పదిరోజులుగా సన్నాహాలు చేస్తూ వచ్చారు. అనంతపురం శివారులోని శ్రీనగర్ కాలనీ అయ్యప్ప గుడి వద్ద అట్టహాసంగా మైదానంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసే బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తదితర ముఖ్యులు హాజరు కానున్నారు. సీఎం, డిప్యూటీ సీఎం అధికార పర్యటనలు ఖరారయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో నేరుగా విజయవాడ నుంచి అనంతపురం వస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రమానికి చేరుకుని అక్కడి నుంచి హెలీక్యాప్టర్‌లో అనంతపురంకు చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో అనంతపురంలో జరిగే సూపర్‌సిక్స్–సూపర్‌హిట్ విజయోత్సవ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏమి హామీలు ఇస్తారు.. అన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఈ సభ నిర్వహించడం ద్వారా జిల్లాకు మేలు జరుగుతుందని జిల్లా ఎమ్మెల్యేలు, నేతుల వివిధ రాజకీయ పార్టీల నాయకులు భావిస్తున్నారు. ముఖ్యంగా హంద్రీనీవా సుజల స్రవంతి పథకం విషయంలో కాలవ వెడల్పు, లైనింగ్ పనులను మూడు రోజుల్లోనే కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. లైనింగ్ పనుల వల్ల నీరు వృథా కాదన్న అభిప్రాయం ఉన్నప్పటికీ కాలువకు అటు ఇటు భూ గర్భ జలాలు ఇంకవని అభిప్రాయం

మిగతా 3లో...

## డ్రోన్ల నిఘా నీడలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ

- సభ కోసం 55 డ్రోన్లతో నిఘా సభ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు
- 250 నూతన కెమేరాలతో కలుపుకుని ఇదివరకే ఉన్న నగరంలో 400 సిసికెమేరాలు వినియోగం
- శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, మాబ్ కంట్రోల్, నేర నియంత్రణ, తదితరాలపై ప్రధాన దృష్టి
- జిల్లా ఎస్పీ పి.జగదీష్ పర్యవేక్షణలో రంగంలోకి సుశిక్షితులైన డ్రోన్ ఆపరేటర్లు

**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

సభాస్థలి, వేదిక, హెలీప్యాడ్ , ప్రముఖులు పర్యటించే రహదా రులు /ప్రదేశాలు, పార్కింగ్ స్థలాలు, డైవర్షన్ పాయింట్స్, సభకు వచ్చి వెళ్లే రహదారులు. ఇలా అన్ని కోణాల్లో కవర్ చేస్తూ డ్రోన్లు ఎగురవేయనున్న పోలీసు సిబ్బంది... విజయోత్సవ సభ పూర్తిగా కవరయ్యేలా సిసికెమెరాలు ఏర్పాటు .వీటితో పాటు నగరంలో మరియు విజయోత్సవ సభ దారుల్లో ట్రాఫిక్ పరిస్థితులు ఎప్పటికప్పుడు సమీక్షించి తదనుగుణంగా చర్యలు తీసు కునేలా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టిన పోలీసుశాఖ . డ్రోన్లు, సిసికెమే రాల పనితీరు మరియు పర్యవేక్షించి తదనుగుణంగా క్షేత్రస్థాయిలో చర్యలు చేట్టేలా అప్రమత్తం చేసేందుకు సభా ప్రాంగణంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ ఏర్పాటు సదరు విభాగానికి ఇన్చార్జి అధికారిగా డి.ఐ.జి సత్య ఏసుబాబు



## అన్నదాతల ఆగ్రహిస్తే ఈ ప్రభుత్వం కూలడం ఖాయం

- రాష్ట్రంలో 15 నెలలుగా రైతుల పరిస్థితి దయనీయం యూరియా కూడా అందించలేని అసమర్థ ప్రభుత్వం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత విమర్శ - రైతు సమస్యలపై వైసీపీ భారీ ర్యాలీ




ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీలు మంగమ్మ,శివరామి రెడ్డి,నేతలు, ర్యాలీగా వెళ్తున్న రైతులు, పార్టీ నేతలు

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 09 : ప్రభాతవార్త**

రాష్ట్రంలో 15 నెలలుగా రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నదాతల ఆగ్రహిస్తే ఈ ప్రభుత్వం కూలడం ఖాయమని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు.యూరియా కొరత, రైతు సమస్యల పరిష్కారం కోసం వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలో అన్నదాత పోరు నిర్వహించారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ఎత్తున రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి,ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు సమన్వయకర్తలు శైలజానాథ్, పెద్దారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర ప్రసాద్‌రెడ్డి లు హాజరై ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి ఆర్డీఓ కేశవనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 15 నెలలుగా రైతులు కష్టాల్లో కూరుకుపోయారని, వారి మొర ఆలకించే నాథులే కరువయ్యారన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుంటారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు నాణ్యమైన విత్తనాలు అందివ్వలేకపోయారని అవసరమైన యూరియా కూడా అందుబాటులో ఉంచలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని విమర్శించారు. సీజన్ ప్రారంభంలోనే డిస్ట్రిబ్యూటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వల్లే ఈ సమస్య ఉత్పన్న మైంద న్నారు.జిల్లాలో గత ఏడాది ఖరీఫ్, రబీకి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏ సీజన్‌లో పంట నష్టపోతే అదే సీజన్‌లో రైతులను ఆదుకునేవారని గుర్తు చేశారు. కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదని తెలిపారు. చీనీ, అరటి, ఉల్లి, టమోటా.. ఇలా ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రోడ్లపై పారేస్తున్న పరిస్థితి ఉందన్నారు. రైతాంగంపై ప్రకృతి కరుణించడం లేదని, పాలకుల సహకారం కూడా లేదన్నారు. రైతులు పంట వేశాక మొవ్వకుళ్లు తెగులు, అగ్గి తెగులు, ఆకుమచ్చ తెగులు వంటివి వచ్చి పంటలను నాశనం చేస్తాయని కానీ నేడు రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి చంద్రబాబు తెగులు, చీడ పట్టుకుందని మండిపడ్డారు..హంద్రీనీవాను వెడల్పు చేయడంతో పాటు హెచ్‌ఎల్‌సీ ఆధునీకరణ చేపట్టాలన్నారు. తుంగభద్ర నుంచి నీరు విడుదలైన నేపథ్యంలో తక్షణం హెచ్‌ఎల్‌సీ నార్త్, సౌత్ కెనాళ్లకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



ఆర్డీఓ తో చర్చిస్తున్న వైసీపీ నేతలు

## సూపర్ సిక్స్- సూపర్ హిట్ మహాసభకు పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు

- వైసీపీ అసత్య ప్రచారాలకు బలమైన సమాధానం ఇస్తాం - మంత్రి సత్యకుమార్ యాదవ్




సభ ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, అలాగే ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలపడం లక్ష్యంగా ఈ నెల 10వ తేదీ (బుధవారం) అనంతపురం నగరంలో నిర్వహించబోయే సూపర్ సిక్స్–సూపర్ హిట్ మహాసభ ఏర్పాట్లు అతి పెద్ద స్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ మహాసభ విజయవంతం కావడంలో ఎటువంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం సభా ప్రాంగణాన్ని స్వయంగా సందర్శించి సమీక్షించారు. ఈ పరిశీలనలో సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా బీజేపీ ప్రధాన నాయకులు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాధ్యక్షులు, ప్రముఖ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ సూపర్ సిక్స్–సూపర్ హిట్ మహాసభ రాష్ట్ర రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచేలా, జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు విస్తృతంగా తెలియజేయడం కోసం ఈ సభ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకూ వర్తింపు, ఆరోగ్య భీమా పథకం కింద రెండున్నర లక్షల మందికి ప్రభుత్వం ఉచితంగా ప్రీమియం చెల్లింపులు చేసింది. ఇక అభివృద్ధి రంగంలోనూ రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా ముందుకెళ్తోందని మంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చురుకుగా కొనసాగుతుండగా, అమరావతి రాజధాని నిర్మాణంకు వేగం పెరుగుతోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో రాష్ట్రానికి రెండు లక్షల పది వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, దీని ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. మెడికల్ కాలేజీల పిపిపి మోడల్పై వైసీపీ అవాస్తవాలు వ్యాప్తి చేస్తోందని, తమ అయిదేళ్ల పాలనలో ఈ కాలేజీలను సక్రమంగా నిర్వహించి ఉంటే పిపిపి మోడల్ అవసరమే ఉండేది కాదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. రాయలసీమకు అక్రమ మద్యం, నిధుల బదిలీ వంటి అంశాల్లో కేతిరెడ్డి వెంకట్రెడ్డి పాత్రపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తానికి, ప్రజల ఆశీర్వాదం కారణంగానే రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని, ఈ అభివృద్ధి పథంలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం అవసరమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్– సూపర్ హిట్ మహాసభ ద్వారా రాష్ట్రంలోని 5 కోట్లు 30 లక్షల ప్రజలకు కృతజ్ఞతలు తెలపడానికి ఈ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు పవన్ కళ్యాణ్ హాజరు

**ప్రతి జనసేన కార్యకర్త సభకు హాజరై విజయవంతం చేయాలి: జనసేన పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు పిడుగు హరిప్రసాద్, ఆరని శ్రీనివాసులు, ఆరువ శ్రీధర్**



జనసేన పార్టీలోకి చేరిన కార్యకర్తలకు కండువా వేసి ఆహ్వానిస్తున్న జనసేన పార్టీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు

**అనంతపురం వైద్యం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల్లో ఘన విజయం సాధించి కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలంలో అన్ని హామీలు అమలుచేసి ప్రజలు సంతోషంగా ఉండేటట్టు చేసిన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనంతపురం నగరంలో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హాజరవుతారని ఆ పార్టీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు పిడుగు హరిప్రసాద్ ఆరని శ్రీనివాసులు ఆరువ శ్రీధర్ లు తెలిపారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సహాయ కులు చక్రవర్తి జనసేన పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కళ్యాణం శ్రీనివాసులతో కలిసి వారు మంగళవారం ఈ మేరకు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ హైదరా బాదులోని తన నివాసం నుండి పుట్టపర్తి ఎయిర్పోర్ట్ కు చేరుకొని అనంత పురం నగరంలోని బైపాస్ వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు 12గం 40 నిమిషాలకు చేరుకుంటారని అక్కడి నుండి నేరుగా సభా వేదిక వచ్చి స్థానిక నాయకులతో మాట్లాడిన అనంతరం సభ ప్రాంగణం పైకి చేరుకొని సీఎం చంద్రబాబు నాయుడు తో కలిసి ప్రభుత్వం ప్రజలకు అమలు చేసిన పలు హామీల గురించి ప్రజలకు వివరిస్తారని తెలిపారు .సభ అనంతరం 4.35 నిమిషాలకు హెలిపాడ్ వద్దకు వెళ్లి అక్కడి నుండి నేరుగా పుట్టపర్తి మీదుగా మంగళగిరిలోని అధికారిక నివాసానికి చేరుకుంటారని తెలిపారు

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్

- నేడు అనంతపురం మీదుగా వెళ్లే ప్రజలు ట్రాఫిక్ డైవర్షన్‌ని గమనించాలి.
- జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీసులు సూచించిన రూట్లలో ప్రయాణించాలి..జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**

నేడు అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నేపథ్యంలో అనంతపురం మీదుగా వెళ్లే ప్రజలు ట్రాఫిక్ డైవర్షన్ ని గమనించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీసులు సూచించిన రూట్లలో ప్రయాణికులు ప్రయాణిం చాలన్నారు .హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట నుంచి బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ - నార్పల క్రాస్ - బత్తలపల్లి - ధర్మవరం - ఎన్‌ఎస్ గేట్ -ఎన్.హెచ్44 మార్గంలో ప్రయాణించాలి.కర్నూల్ నుంచి తిరుపతి/చెన్నై వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట నుంచి బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ - నార్పల క్రాస్ - బత్తలపల్లి - కదిరి - మదనపల్లె మార్గంలో ప్రయాణించాలి.బళ్లారి నుంచి బెంగళూరు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా చెళ్లికెర - తుమ్కూరు - నెలమంగళ - బెంగళూరు మార్గంలో ప్రయాణించాలి.బెంగళూరు నుంచి హైదరా బాద్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా ఎన్‌ఎస్ గేట్ మీదుగా ధర్మవరం - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయ సముద్రం - వడియంపేట -ఎన్ హెచ్ 44 మార్గంలో ప్రయాణించాలి. తిరుపతి/చెన్నై నుంచి కర్నూల్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ తప్పించుకుని కదిరి - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట - ఎన్ హెచ్44 మార్గంలో ప్రయాణించాలి.బెంగళూరు నుంచి బళ్లారి వెళ్లే వాహనాలు అనంతపురం తప్పించుకుని బెంగళూరు - నెలమంగళ - తుమ్కూరు - చెళ్లికేర మార్గంలో ప్రయాణించాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి , ఇతర ప్రజాప్రతినిధులు మరియు భారీ ఎత్తున ప్రజలు సదరు విజయోత్సవ సభలో పాల్గొనే అవకాశమున్నందున వాహనాల రాకపోకలు కొనసాగేందుకు పోలీసు వారు సూచించిన ఆంక్షలు తప్పకుండా పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి స్వాగతం పలికిన మండల అధ్యక్షుడు



రాష్ట్ర అధ్యక్షునికి స్వాగతం పలుకుతున్న మండల అధ్యక్షులు

గోరంట్ల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సూపర్ సిక్స్ సూపర్ హిట్ కూటమి తరపున అనంతపురంలో జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న భారతీయ జనతా పార్టీ రథసారధి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కు పాలసముద్రం క్రాస్‌లో గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందచేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, మేదర శ్రీనివాసులు, వెంకటాచలం, బజంత్రీ శంకర, కాచెర్ల హరీష్, కుర్ర ఆంజనేయులు, నాగరాజ్‌యాదవ్, పాలసముద్రం అశ్వర్థ, హరినాథ్‌రెడ్డి, దేవిస్వామి, జయరాంనాయక్, శేషు, రామాంజనమ్మ, పార్వతి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## అనంత సభను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

గోరంట్ల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

అనంతపురంలో బుధవారం నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ విచ్చేస్తున్న సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలోని జనసైనికులు, వీర మహిళలు, కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ తరపున పేరు పేరునా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, సంయుక్త కార్యదర్శి వెంకటేష్, నియోజకవర్గం నాయకులు జి.అనిల్‌కుమార్, కార్యక్రమాల కమిటీ సభ్యుడు పొగతోట వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ నవీన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్, మండల నాయకులు రమేష్, రామాంజి, సూరి, మంజు, బాలు, పవన్, ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన యూటిఎఫ్



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యూటిఎఫ్

మడకశిర సెప్టెంబర్ 09 ప్రభాతవార్త

మండల పరిధిలోని బుళ్లసముద్రం పాఠశాలలో యూటిఎఫ్ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు వి.ఎన్.మాలింగప్ప, వై.జోగప్పల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు కె.విశ్వనాథ్, ఉత్తమ ఉపాధ్యాయుడు వెంకటేష్‌ప్రసాద్ లకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం యూటిఎఫ్ గౌరవాధ్యక్షుడు కె.భూతన్న, కార్యదర్శి నరసింహప్పలు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు కె.విశ్వనాథ్ కె.గుండుమల, ఆమిదాలగొంది, బుళ్లసముద్రం పాఠశాలలో పనిచేసి ఉన్నత పాఠశాలలను ఆశ్రమ పాఠశాలలుగా మార్చుతూ పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడంలో కానీ, ఉపాధ్యాయులతో సన్నిహితంగా మెలగడంలో కానీ ఆయన ఉన్నతుడని అన్నారు. ఎక్కడ పనిచేసినా అక్కడి విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించి పదవతరగతి ఫలితాలలో అగ్రభాగాన నిలిపిన అపర భగీరథుడు విశ్వనాథ్ స్వామి అని అన్నారు. వెంకటేష్ ప్రసాద్ కూడా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఎంతో కషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు రంగయ్య, ఈశ్వర్, లక్ష్మీనారాయణ, మహేష్, వెంకటరమణ, గంగప్ప, మహంతి, హనుంతరాయ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్-సూపర్ హీట్ బహిరంగసభను విజయవంతం చేయండి



తేదేపా క్లస్టర్ కన్వీనర్ బేగార్లపల్లి రవి

మడకశిర సెప్టంబర్ 09 ప్రభాతవార్త

నేడు జిల్లా కేంద్రమైన అనంతపురములో జరుగనున్న సూపర్ సిక్స్-సూపర్ హీట్ బహిరంగసభను విజయవంతం చేయాల్సిందిగా క్లస్టర్ కన్వీనర్ బేగార్లపల్లి రవి ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతపురములో జరుగు భారీ బహిరంగసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లు విచ్చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ హామీలన్నింటిని నెరవేరుస్తున్న సందర్భంలో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్-సూపర్ హీట్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని తేదేపా, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని ఈ బహిరంగసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

సోమందేపల్లి సెప్టెంబర్ 9 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శీశీశీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర బీసీ సంక్షేమం నిళీజూ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ప్రవేశపెట్టిన పౌష్టికాహారం అన్నదానం ప్రతి నెలలో ఒక రోజు గర్భవతులకు అన్నదానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే టిడిపి నాయకులు హాజరై కార్యక్రమంలో పాల్గొని అన్నాన్ని వడ్డించారు తమ నాయకురాలు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం తమకు ఎంతో సంతోషదాయకమని ప్రతినిత్యం ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న రోగులకు గర్భవతులకు అన్ని దానాల్లోకెల్లా అన్నదానం నిన్న అనే విధంగా మహోత్సవమైన నిర్ణయంతో సంవత్సరాల నుండి కొనసాగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్రిష్టప్ప, శివ శంకర్ యాదవ్ ,మద్దిలేటి, రమేష్ యాదవ్,శ్రీనివాసులు, మనోజ్ ,శంకర్, రాము యాదవ్‌లు ఉన్నారు

## రక్త దానం చేయండి ప్రాణ దాతలుగా కండి..!



కార్యక్రమం ఉదేశించి మాట్లాడుతున్న సీఐ

ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వన్టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణం లోని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ఏపీ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో రజని హెల్పింగ్ హాండ్స్, రక్తబంధం వారి సౌజన్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రక్త దాన ఆవశ్యకతను విద్యార్థినులు, యువత తెలుసుకోవాలని, ఒకరు రక్త దానం చేస్తే ముగ్గురి ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ మీ బ్లడ్ గ్రూపును తెలుసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ రక్త దానం చేయండి ప్రాణదాతలు కండి అని మనిషి ప్రాణాన్ని కాపాడగల శక్తి డాక్టర్ దగ్గర ఉన్న మందుల్లో కాదు, మన దగ్గర ఉన్న రక్తంలో ఉంది.అందుకే రక్త దాత ప్రాణదాతతో సమానమని తెలిపారు. మెడికల్ రక్తదానం చేసిన దాతలకు 1లక్ష రూపాయలు ప్రమాద బీమాను,ప్రశంస పత్రాన్ని,మెమెంటో, సాలువ లతో సత్కరించారు.రక్తదాతలకు పండ్ల రసాన్ని, చిరు కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున, అడ్వకేట్ సుమలత, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు కళాశాల అధ్యాపకులు, ఏపీ ఎస్ ఎఫ్ నాయకులు పవన్ కుమార్,హరి,రాము, దినేష్,స్వామి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు



మడకశిర టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మడకశిర ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పే స్వామి ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి సభలు జయప్రదం చేయవలసిందిగా మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు కోరారు. అనంతపురం పట్టణంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్ళు బుధవారం సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి నియోజకవర్గ కూటమి నాయకులు, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు కోరారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి



నవీన్ కుమార్

అమరాపురం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా అనంతపురం జిల్లా కేంద్రములో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నవ్యంధ్రప్రదేశ్ సృష్టకర్త నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ లోనేడు మధ్యాహ్నం ఇంద్రప్రస్థ గ్రౌండ్ అయ్యప్ప దేవాలయం 80 ఫీట్ రోడ్ స్థలంలో పాల్గొంటున్నట్లు మండల క్లస్టర్ కన్వీనర్ అగ్రహారం నవీన్ కుమార్ తెలిపారు. కావున సూపర్ సిక్స్, సూపర్ హిట్ సభను మడకశిర శాసనసభ్యులు ఎం స్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు, గుండుమల తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గౌడ చంద్ర మారమ్మ దేవికి విశేష పూజలు

అమరాపురం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



కనకనపల్లిలో విశేష పూజల దృశ్యం

మండల పరిధిలోని కనకనపల్లి గ్రామంలో మంగళవారం గౌడ చంద్ర మారమ్మ దేవికి విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి మహిళలు జ్యోతుల ఉత్సవాల నుకున్న నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ తిప్పే స్వామి, మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, రామకృష్ణ ,నాగేంద్రప్ప, మాజీ డీలర్ శివన్న, కరియప్ప, చిన్ని నరసింహ ,ఆనిమేటర్ ధనుష్ ,తిప్పే స్వామి,శివకుమార్, జనసేన నాయకులు నాగరాజు, జగ్గీ, పూజారి తిమ్మన్నలు పాల్గొన్నారు.

## కే.శివరంలో యూరియా పంపిణీ



ఎరువులు పంపిణీ దృశ్యం

అమరాపురం సెప్టెంబరు 9 ప్రభాతవార్త

అమరాపురం మండలంలో కే శివరం రైతు సేవా కేంద్రంలో మంగళవారం 12.6 మెట్రిక్ టన్నుల యూరియా దాదాపు 280 బ్యాగులు రావడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ అధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో సజావుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ అమరాపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు అవసరం మేరకు యూరియా పంపిణీ చేస్తామని ఎవరు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం అన్ని రైతు సేవ కేంద్రాలకు కచ్చితంగా యూరియా పంపిణీ సప్లయి చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన రైతులు మాత్రమే యూరియా వాడండి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్, శివ జ్యోతి , స్థానిక నాయకులు శివరం పంచాయతీ టిడిపి కన్వీనర్ చిక్కన్న, చెరువు సంఘం అధ్యక్షుడు ఈరమల్లప్ప, యూనిట్ ఇన్చార్జ్ ప్రభాకర్, డీలర్ రమేష్ రైతులు పాల్గొనడం జరిగింది.

## రైతులకు ఏం చేశారని సూపర్ సక్సెస్ సభ నిర్వహిస్తున్నారు

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విమర్శ

రైతులకు అందని ఇన్పుట్ సబ్సిడీ...గిట్టుబాటు ధర...!




అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరం,సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)



ధర్మవరంలో "అన్నదాత పోరు "కార్యక్రమం నిర్వహించారు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆర్డీవో కార్యాలయం ముట్టడించారు. దీంతో పోలీసులు అడ్డుకోవడంతో ఆర్డీవో కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించి కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందని రాష్ట్రంలో ఎక్కడ కూడా రైతులు సంతోషంగా లేరని ఇలాంటి సందర్భంలో సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని సభలు నిర్వహించుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. రైతులకు యూరియా ఎరువులు సకాలంలో అందించకుండా పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని అంతేకాకుండా ప్రభుత్వం రైతులకు అందించాల్సిన ఇన్పుట్ సబ్సిడీ గానీ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర గాని కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇలాంటి సందర్భంలో సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని కార్యక్రమాలు ఎలా నిర్వహించుకుంటారని కూటమి ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు రైతులకు మద్దతుగా రైతు పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తుంటే పోలీసులు ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం చాలా బాధాకరం అన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన సందర్భంలో కేవలం ప్రభుత్వ పెద్దలకు తొత్తులుగా వ్యవహరించడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం విఫలం అయిందని ఇట్టే అర్థమవుతోందని అన్నారు.

## పౌష్టికాహారం తీసుకుంటే కంటి జబ్బులు దరిచేరవు

బత్తలపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిక్ ఆఫీసర్

విద్యార్థులు పోషకాలు కలిగిన పౌష్టికాహారం తీసుకుంటే కంటి జబ్బులు దరి చేరామని ఆప్తాలమిక్ అధికారి ఉరుకుందప్ప పేర్కొన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు, కేజీబీవీ స్కూల్లో అప్తాలమిక్ ఆఫీసర్ మంగళవారం ప్రాథమిక ఆరోగ్య ఉరుకుందప్ప, ఆధ్వర్యంలో పీహెచ్సి వైద్య సిబ్బంది, కేజీబీవీ ప్రిన్సిపల్ సహకారముతో 240 విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 31 మంది దృష్టిలోపమున్న విద్యార్థులను గుర్తించామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వీరికి త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేస్తామన్నారు. విద్యార్థులకు కంటి సమస్యలు రాకుండా నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన పోషకాహారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, హెల్త్ సూపర్వైజర్ అశ్వర్థ నారాయణ, కేజీబీవీ ప్రిన్సిపల్ గుల్జార్ బేగం, హెల్త్ ప్రొవైడర్ మధురిమ, ఆరోగ్య కార్యకర్త మారుతి , కేజీబీవీ ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు నిర్మల, అలివేలమ్మలు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలి



రైతులుకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి

బత్తలపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ప్రతి రైతు ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని గుమ్మల్లకుంట గ్రామంలో ఈ పంట నమోదును పరిశీలించారు. అదేవిధంగా రైతులకు ఈ పంట ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం 28.8 మెట్రిక్ టన్నుల యూరియా మండలంలోని వివిధ (హనుమాన్ ట్రేడర్స్: 3.6 మెట్రిక్ టన్నుల, మోహన్ ట్రేడర్స్: 6.3 మెట్రిక్ టన్నులు, రోహన్ ట్రేడర్స్ 6.3 మెట్రిక్ టన్నులు, మన గ్రోమోర్ సెంటర్ : 12.6 మెట్రిక్ టన్నులు ) ఫర్టిలైజర్ షాప్స్ కి రావడం జరిగిందన్నారు. యూరియా విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల అవసరం మేరకు అందుబాటులో ఉన్నదన్నారు.

## ఉచిత కంటి పోర చికిత్స వైద్య శిబిరం

కొత్తచెరువు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మొర్రెడ్డి గారి ఆదిశేషారెడ్డి

శ్రీ భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని పుట్టపర్తి లో శ్రీ సాయి ఆర్కేడ్ అపార్ట్మెంట్ 11 లో ఆర్టీసీ బస్సు డిపో ఎదురుగా గోకులం లో ఈనెల 12వ తేదీ నుండి 20 వ తేదీ పది రోజులు పాటు ఉచిత కంటి పోర ను పరీక్షించి అనంతరం కంటి పోర పరీక్షలు నిర్వహించబడతాయని కొత్తచెరువు మండలం కేసాపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ మొర్రెడ్డి గారి రేఖ ఆదిశేషారెడ్డి దంపతులు ఆధ్వర్యంలో. నిర్వహించబడును. ఈ ఉచిత కంటి పొర చికిత్స వైద్య శిబిరం బెంగళూరు వారి నేత్రాలయ వారి సహకారంతో నిర్వహించబడును ప్రపంచ ప్రసిద్ధి చెందిన శంకర నేత్రాలయ వాహనంలో కంటి పోర (శుక్ల) చికిత్స నిర్వహించబడును ఈ ఉచిత శిబిరానికి హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని, మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్లను 8247637864,7981143358 సంప్రదించండి.

## యూరియా పంపిణీలో పాల్గొన్న ఆర్డిఓ

గాండ్లపెంట ప్రభాతవార్త సెప్టెంబర్ 9

మండల పరిధిలోని కురుమామిడి పంచాయతీలో యూరియా పంపిణీ కార్యక్రమంలో ఆర్డిఓ వీవిఎస్ శర్మగారు పాల్గొన్నారు వరి వేసిన ప్రతి రైతుకు యూరియా అందుబాటులో ఉండాలని అదేవిధంగా నా నో యూరియాను అందుబాటులో ఉంచాలని రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఏవో షాదాబ్ మరియు సిబ్బంది మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధరలు,ఎరువులు సరఫరా చేసి రైతులను ఆదుకోండి



ధర్నా నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి రూరల్ సెప్టెంబరు 09 ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించి, సక్రమంగా ఎరువులు అందేలా చూడాలని పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కోరారు. ఆయన మంగళవారం యూరియా, ఎరువులు, రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలపై రైతు పోరుబాట కార్యక్రమాన్ని మంగళవారం ఆర్డిఓ కార్యాలయం ముందు నిర్వహించారు. వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు గణేష్ కూడలి నుండి ఆర్ డి ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెండు గంటల పాటు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీ ఓ సువర్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు 20,000 రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తానని మొదటి సంవత్సరం పంగనామాలు పీకారని దాంతో రైతులకు పదివేల కోట్ల రూపాయలు నష్టమని రైతుల కొరకు నాటి వైయస్సార్ ప్రభుత్వం ఎన్నో పథకాలు అందజేసిందని తెలిపారు. రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, 200 ఉన్న యూరియా బ్లాక్ మార్కెట్లో 800 రూపాయల వరకు అమ్మి సొమ్ము చేసుకున్నారని ఉన్న యూరియాను ఇతర రాష్ట్రాలకు అమ్ముకున్నారని, రైతులకు గిట్టుబాటు ధర లేక గుంటూరులో మిర్చి రైతులు, అనంతపురం, చిత్తూరు, శ్రీ సత్యసాయి జిల్లాలలో మామిడి, అరటి,టమోటా, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఎవరైనా రైతులు గిట్టుబాటు ధరలు, యూరియా కొరకు నిరసనలు ధర్నాలు చేస్తే వారిని అదుపు చేయడానికి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మరచి రైతు భరోసా కేంద్రాలను మూసివేయాలని నిర్ణయాలు తీసుకుంటున్నారని, రైతుల పక్షాన నిలబడి పోరాటాలు చేయడానికి వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతులకు చేనేత ,ఆటో కార్మికులకు రజక, నాయి బ్రాహ్మణులకు ప్రతి ఏడు ఐదేళ్ల పాటు వై ఎస్ ఆర్ సి పి పదివేల రూపాయలు చొప్పున ఒక్కొక్కరికి అందజేసిందని కూటమి ప్రభుత్వంలో నేటికీ ఆ ఊసే లేదని తెలిపారు. కూటమి పార్టీ నాయకులు అజ్ఞానం వలన ఎంతోమంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నేటికైనా ముఖ్యమంత్రికి మంచి బుద్ధి ప్రసాదించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తోపాటు పుట్టపర్తి ఎంపీపీ ఏవి రమణారెడ్డి, జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ, మండల కన్వీనర్లు ఈశ్వరయ్య, రవి నాయక్, మహిళా నాయకురాలు కన్యాకుమారి, సాయి లీల, మాజీ మండల కన్వీనర్లు రంగారెడ్డి, గంగాధర్, యనమల పల్లి మధుసూదన్ రెడ్డి, వెంగళమ్మ చెరువు రమణారెడ్డి, నరసారెడ్డి, మాధవరెడ్డి, కొత్తచెరువు ఎంపీపీ జడ్పిటిసి రెడ్డప్ప రెడ్డి, బుక్కపట్నం ఎంపీపీ శ్రీధర్ రెడ్డి కొత్తచెరువు కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి బంజారా నాయకుడు గోవింద నాయక్, వందలాదిమంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన గ్రోమోర్ సెంటర్ ద్వారా యూరియా పంపిణి: పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో, డి ఎస్ డబ్ల్యు ఓ, వ్యవసాయ శాఖ అధికారులు

కొత్తచెరువు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలో రైతులందరికీ యూరియా కొరత లేకుండా ప్రతి ఒక్కరికి అందజేస్తాం మొక్కలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉండే నానో యూరియాని రైతులు ఉపయోగించుకోవాలని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ రైతులకు సూచించారు. కొత్తచెరువు వివిధ ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా స్టాక్ ను, పలు రికార్డులను ఆర్డీవో పరిశీలించి యూరియా కొరత లేకుండా రైతులు అందజేయాలని కోరారు. కొత్తచెరువు లోని మన గ్రోమోర్ సెంటర్ లో ఒక లోడ్ 12.6 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రెడ్డి బాలాజీ, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రి కల్చర్ శ్రీ క్రిష్ణ మీనన్ పర్యవేక్షించడం జరిగింది. ప్రతి రోజు మండలాలలోని ఏదో ఒక రైతు సేవా కేంద్రాలకు లేదా సహకార సొసైటీ లకు యూరియా సరఫరా జరుగుతుందని పంట సాగులో ఉన్న రైతులు సిఫారసు మేర వాడాలని తెలపారు.యూరియా కొర తా రాకుండా ప్రతి ఒక్క రైతుకు పందేలా చూడాలని మండల వ్యవసాయ అధికారులకు ఆర్డిఓ ఆదేశిం చారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సతీష్ బాబు, తహసీల్దార్ బాల ఆంజనేయులు ఏఈవో సునీత, రైతు సేవా సిబ్బంది భాగ్యమ్మ పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడండి

బుక్కపట్నం, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త



వ్యవసాయ అధికారి నటరాజ్ కు వినతి పత్రం సమర్పిస్తున్న సిపిఐ నాయకులు

రైతులకు కావాల్సిన ఎరువుల కొరత లేకుండా చూడాలని మండల సిపిఐ కన్వీనర్ షక్ష వలి మంగళవారం తాసిల్దార్ నరసింహులు, మండల వ్యవసాయ అధికారి నటరాజ్ లకు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ప్రస్తుతం యూరియా కొరతను ఎదుర్కొంటున్నారని, ఎరువుల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. బుక్కపట్నం మండలంలో బుక్కపట్నం, మారాల , గునిపల్లి మూడు సహకార సంఘాలు ఉన్నాయని వీటి ద్వారా రైతులకు ఎలాంటి కొరత లేకుండా యురియాను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఎరువుల పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరిగిన సిపిఐ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల అధ్యక్షులు షక్ష వలి, టిడిపి సీనియర్ నాయకులు సుబ్బిరెడ్డి, చాంద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారి జిల్లాధికారిగా కె. నాగేంద్ర ప్రసాద్

బళ్ళారి, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)

బళ్లారి జిల్లాధికారిగా కె నాగేంద్రప్రసాద్ నియమితులయ్యారు. ప్రస్తుతం డిసి గా ఉన్న ప్రశాంత్ కుమార్ మిశ్రా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గ్రామీణ తాగునీరు, నైర్మల్య శాఖ జాయింట్ సెక్రటరీగా ఉన్న నాగేంద్రప్రసాద్ ను బళ్లారి నూతన డిసి గా ప్రభుత్వం నియమించింది.



## డాన్స్ పోటీలలో ప్రతిభ చాటిన బచ్పన్ పాఠశాల విద్యార్థులు




నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు



డ్యాన్స్ పోటీలలో గెలుపొంది సర్టిఫికెట్లు చూపుతున్న విద్యార్థులు

అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక బచ్పన్ పాఠశాల విద్యార్థులు జిల్లా డాన్స్ స్పోర్ట్స్ కాంపిటేషన్‌లో ప్రథమ స్థానంలో నిలిచారు. సాంస్కృతిక నృత్యం, దాండియా వేషధారణలో వెళ్లి నాట్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ డాన్స్ పోటీలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర శాప్ చైర్మన్ అనిమినేని రవినాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బచ్పన్ పాఠశాల విద్యార్థుల డాన్స్ మెచ్చుకున్నారు, బచ్పన్ పాఠశాల విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు, మెడల్స్, బహుమతులు సర్టిఫికెట్ అందజేశారు. డాన్స్ మాస్టర్ రవిని అభినందించారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## రాష్ట్రస్థాయి కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఫెస్ట్ వాణిజ్యోత్స2025 కరపత్రాల విడుదల

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో మంగళవారం కామర్స్ అండ్ మేనే జెమెంట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఫెస్ట్ వాణిజ్యోత్స 2025 నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి విడుదల చేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో మనరాష్ట్రంలో డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం బి.కామ్, బీబీఏ చదువుతున్న టువంటి ప్రతి యొక్క విద్యార్థి పాల్గొనడానికి అర్హులని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ ఫెస్ట్‌లో పిపిటి, పోస్టర్ ప్రెసెంటేషన్, బిజినెస్ క్విజ్ ఈవెంట్స్‌ను నిర్వహిస్తున్నట్లు ఈ ఈవెంట్స్ విద్యార్థులు నైపుణ్యాలను ఎంతో పెంపొందిస్తాయని, కావున ప్రతి యొక్క విద్యార్థి ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ఏవో శ్రీనాథ్, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం విభాగాధిపతి టి.నాగలక్ష్మి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఆర్ 30 శాతం ప్రకటించాలి : ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎస్‌టియు నేతలు

అనంతపురము రూరల్ మండలంలో ఎస్‌టియు, సమస్యల సేకరణ సభ్యత్వ స్వీకరణ కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయుల నుండి సేకరించిన అభిప్రాయం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరము దాటిన పక్షంలో రాష్ట్రములోని ఉద్యోగ, ఉపాధ్యాయ లోకం ఎదురు చూస్తున్న పిఆర్సి ఆలస్యం అవుతున్న పక్షంలో ఐఆర్ 30 శాతం ప్రకటించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా కానుకగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్స్‌కు డిఎలు తక్షణమే ఇవ్వాలని, ఆర్జిత శెలవుల నగదు బకాయిలు విడుదల చేయాలని, మెడికల్ బిల్లులు మార్చి నుంచి పెండింగ్‌లో ఉన్నాయని వాటిని విడుదల చేయాలని, 2003 డిఎస్సి వారికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 57 మెమో ప్రకారం ఒపిఎస్ అమలు చేయాలని, సమగ్ర శిక్ష, కెజిబివిలలో పని చేస్తున్న వారికి ఎంటిఎస్ అమలు చేయాలని, 98, 2008, ఎంటిఎస్ ఉపాధ్యా యులకు 62 సంవత్సరాలు సర్వీస్ కల్పించి, 12 నెలల జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, ఎస్‌టియు సీనియర్ నాయకులు శివయ్య ఆచారి, జిల్లా ఉపాధ్యక్షుడు డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రి తో సమావేశమైన కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్:09 ప్రభాతవార్త



మంత్రి పయ్యావుల కేశవ్ తో సమావేశమైన కలెక్టర్

అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంగళవారం నేడు అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో చర్చించారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ ఏర్పాట్లు పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 09 ప్రభాతవార్త



సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రులు ఎమ్మెల్యేలు

అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ రాష్ట్రస్థాయి సభను ఈ నెల 10న నిర్వహించనున్న నేపథ్యంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు హాజరవుతున్న సందర్భంగా ప్రస్తుతం జరుగు తున్న పనులను రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు అధికారులు మంగళ వారం ఉదయం నిర్వహణ ఏర్పాటు పనులను పర్యవేక్షించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు పల్ల శ్రీనివాసులు, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్,రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ మరియు జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు వెంకటశివుడు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు ముఖ్య నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం ఐసిడిఎస్ లో అంతర్గత కుమ్ములాటలు...!

## అధికారిణి,అంగన్వాడీ టీచర్ల మధ్య కొరవడిన సఖ్యత...!

## ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలతో రచ్చకెక్కిన ఐసిడిఎస్ పరువు...!

ధర్మవరం,సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)

ఏ ప్రభుత్వ శాఖలో అయినా ఉన్నతాధికారులు తమ సిబ్బంది అందరు కలిసి సఖ్యతతో పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు లబ్ధిదారులకు చేరుతాయి. బాధ్యతగా ఎవరు వారి ఉద్యోగం సక్రమంగా విధులు నిర్వర్తించి పనిచేస్తే ఆ శాఖలో సత్ఫలితాలు వస్తాయి. అలాకాకుండా విధులు సక్రమంగా నిర్వర్తించకుండా ఉన్నత స్థాయి సిబ్బంది కిందిస్థాయి సిబ్బందిపై ఆరోపణలు చేయడం... కిందిస్థాయి సిబ్బంది ఉన్నతాధికారులపై అవినీతి ఆరోపణలు చేయడం లాంటి సంఘటనలు జరిగినప్పుడు వారు చేసిన అవినీతి అక్రమాలు పత్రికలకు ఎక్కి ఆ శాఖ పరువు పోతుంది. సరిగ్గా ఇదే తరహాలో ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఉన్నతాధికారిణి, కొందరు అంగన్వాడి టీచర్లు సూపర్ వైజర్ల మధ్య సఖ్యత లేకపోగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అనధికారికంగా వారు చేసిన అవినీతి అక్రమాలు పత్రికలకు ఎక్కి పలువురు చర్చించుకునే స్థాయికి ఆ శాఖ పరువు దిగజారింది. ధర్మవరం ఐసీడీఎస్ లో ఉన్నతాధికారిణిగా పనిచేస్తున్న ఆ అధికారిణి ఆమె విధులు ఆమె సక్రమంగా నిర్వర్తించకుండా కొందరు అంగన్వాడి వర్కర్ల యూనియన్ సభ్యులతో కలిసి వారికి ఎవరి పైన అనుమానం వస్తే వారిని టార్గెట్ చేసి ఆరోపణలు చేయడం లేదా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం ఉత్త పుణ్యానికి వారిని బలి పశువులను చేయడం ప్రస్తుతం ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రాజెక్టు పరిధిలో అనేక అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థులు లేకున్నా... గర్భిణీలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం అందుకున్నా ధర్మవరం ఐసిడిఎస్ ఉన్నతాధికారాణికి పట్టనట్టు వ్యవహరిస్తోందని ఆరోపణలు బలంగా ఉన్నాయి. కేవలం అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు ఆ ఉన్నతాధికారుణికి ఇచ్చే వాటాలు మాత్రమే ఆమెకు అందితే చాలన్నట్టు ఆ ఉన్నతాధికారిణి వ్యవహరించిన తీరు జిల్లా ఐసిడిఎస్ కార్యాలయంలో తీవ్రంగా చర్చ సాగుతోంది.

గతంలో కొన్ని పత్రికలలో ఈ ఉన్నతాధికారిణి అవినీతి అక్రమాలపై కథనాలు ప్రచురితం కావడంతో తమ కింది స్థాయి సిబ్బందిలోని ఓ పార్టీ సామాజిక వర్గానికి చెందిన వారు పత్రికలో సమాచారం అందించి కథనాలు రాయించారని వారిని టార్గెట్ చేస్తూ ఈ ఉన్నతాధికారిణి తనకు అనుకూలంగా ఉన్న కొంతమంది సిబ్బందిని వెంట పెట్టుకొని రాజకీయ నాయకుల వద్దకు జిల్లా కేంద్రంలోని ఉన్నతాధికారుల వద్దకు ప్రత్యక్షణలు సైతం చేసినట్టు సమాచారం తెలుస్తోంది. ఈ క్రమంలోనే కొందరు అంగన్వాడీ టీచర్లు సామాజిక వర్గాలు పార్టీల పేరుతో కొందరు అంగన్వాడి టీచర్ల పేర్లు చెప్పి వారు ఆ ఉన్నతాధికారిణికి కు వ్యతిరేకంగా కార్యకలాపాలు చేస్తున్నారని ఉన్నవి లేనివి చెప్పి ఆ ఉన్నతాధికారిణి ని తప్పుదోవ పట్టించడమే కాకుండా తమ చెప్పు చేతుల్లో ఉన్నట్టు మిగిలిన సిబ్బందిపై విత్తనం చెలాయించడం ప్రారంభించారని ప్రస్తుతం ధర్మవరం ఐసిడిఎస్ సిబ్బందిలో ఈ చర్చ జరుగుతోంది. ధర్మవరం ఐసిడిఎస్ కార్యా లయంలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న ఓ ఉద్యోగి తన కార్యకలాపాలను బయట వ్యక్తులకు తెలియజేస్తున్నాడని ఆ అధికారిణి అనుకూల సిబ్బంది ఆరోపణల మేరకు ఆ ఉద్యోగిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడమే కాకుండా లేనిపోని ఆరోపణలు అంటగట్టి ఆ ఉద్యోగికి ఉన్నత అధికారులు మెమో జారీ చేసే విధంగా కార్యకలాపాలు కొనసాగించింది ఈ ఉన్నతా ధికారిణి. అంతే కాకుండా గత నాలుగైదు రోజుల కిందట తన వద్ద పనిచేసే డ్రైవర్ను సైతం బయట వారికి సమాచారం చెబుతున్నాడని అనుమానించి అతని మొబైల్ సైతం తీసుకొని పరిశీలించి విధుల నుంచి తొలగించినట్టు సమాచారం తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుచేసిన వాహనంలో అంగన్వాడి సెంటర్లను



ధర్మవరం ఐసిడిఎస్ కార్యాలయం

విజిట్ చేయాల్సిన ఉన్నతాధికారిణి ప్రస్తుతం ఆర్టీసీ బస్సులో అనంతపురం నుండి ధర్మవరంకు ప్రయాణం సాగిస్తోందని అంగన్వాడీ సిబ్బంది ద్వారా తెలుస్తోంది. ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కిందిస్థాయి సిబ్బంది ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడి నా, విధులలో అలసత్వం చేసినా చర్యలు తీసుకో వాల్సిన ఆ ఉన్నతా అధికారిణి తన అవినీతి బాగోతం ఎక్కడ బయట పడుతుందో అని ఆత్మ రక్ష ణలో పడడమే కాకుండా తమ సిబ్బ దిని ఎవరినో ఒకరిని బలి పశువు లను చేసి తాను గట్టెకాలనే ప్రయ త్నంలో ఎవరు ఏ సలహా చెప్పినా... ఏ నాయకుడితో పని అవుతుందని అనుకున్నా వారి వద్దకు తన అనుకూల సిబ్బందిని వెంటబెట్టుకుని పరుగులు పెడుతోందని కొందరు అంగన్వాడీ టీచర్లు చర్చించు కుంటున్నారు. తమలాగా విధులు సక్రమంగా నిర్వర్తిస్తే ఆ ఉన్నతాధికారాణికి ఈ పరిస్థితి ఎందుకు వస్తుందని వారు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు. ఇటీవల ఓ అంగన్వాడీ టీచర్ తన అవినీతి కార్యక్రమాలను మీడియాకు తెలిపి పత్రికల లో వచ్చే విధంగా చేసిందని ఆ టీచర్ పనిచేస్తున్న అంగన్వాడి సెంటర్ ఫోటోను తన అనుకూల సిబ్బందితో తీయించి ఓ పత్రికలో కథనం రాయించి బెదిరించే ప్రయత్నాలు కూడా జరిగాయని అంగన్వాడి టీచర్ బాహాటంగానే ఆరోపణలు చేస్తోంది. ఈ తతంగమంతా ఇలా ఉంటే కొందరు సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు గర్భిణీలకు విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం, కోడిగుడ్లు తదితర పౌష్టికాహార సరుకులు తమ ఇళ్లకు తీసుకు వెళ్తున్నట్టు ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. మరి కొంతమంది అంగన్వాడి సెంటర్లను తమ ఇళ్లలోనే నిర్వహిస్తూ ప్రభుత్వం అందిస్తున్న అద్దె డబ్బులు సైతం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఉన్నతాధికారిణికి వాటా ఇస్తూ తాము కొంత నొక్కేస్తున్న ట్టు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే ఇంత తతంగం జరుగు తున్నా ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఏం జరుగుతోంది అన్నది ఉన్నతాధికారులు విచారించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. గతంలో పనిచేసిన ఐ సి డి ఎస్ పి డి వద్ద ఈ తతంగంపై పంచాయతీలు కూడా జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా పీడీగా విధులు చేపట్టిన ఉన్నతా ధికారిణి ఈ జిల్లా అధికారిణి గా విధులకు చేరి కేవలం నెల మాత్రమే అవుతోందని తెలుస్తోంది. ఫిర్యాదులు అందితే విచారించి ఖచ్చితంగా చర్య లు తీసుకుంటాం: పిడి ప్రమీ ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టులోని అంతర్గత కలహాలపై శ్రీ సత్య సాయి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీల ని ప్రభాతవార్త ప్రతినిధులు సంప్రదించగా గతంలో ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకొని ఈ వ్యవహారం అంతా జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని అయితే ఆ అధికారిణినితో కొందరు సిబ్బందితో తాము మాట్లాడడం జరిగిందని అయితే తమ మధ్య ఎటువంటి విభేదాలు లేవని అందరూ సఖ్యతగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నట్టు చెప్పుకొస్తున్నారని అన్నారు. అయితే రాతపూర్వ కంగా తమకు ఫిర్యాదులు అందితే తప్పకుండా విచారించి వారిపై చర్యలు తీసుకుంటామని, అయితే సిబ్బంది సఖ్యతగా ఉండటంతో పాటు విధులు సక్రమంగా నిర్వర్తించాలని లేనిపక్షంలో వారిపై కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని పిడి ప్రమీల తమ సిబ్బందికి హెచ్చరిక చేశారు.

# పీవీకేకే ఐటీలో ప్రతిష్టాత్మక ప్లేస్‌మెంట్

## - ఎన్‌విహెచ్ ఇండియా సంస్థ కు 12 మంది విద్యార్థులు ఎంపిక

అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

పెనుకొండలోని కియా మోటార్స్‌కు అనుబంధ ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ ఎన్‌విహెచ్ ఇండియా ఆధ్వర్యంలో పివికెకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ..లో నేడు పూల్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాంతం నలుమూలల నుండి 100 కు పైగా బి.టెక్, డిప్లొ మా విద్యార్థులు హాజరయ్యారు. మెకానికల్, ఈసిఇ, ఈఈఈ, ఆటోమొబైల్ విభాగాలకు చెందిన 2020 నుండి 2025 వరకు పాస్ అవుట్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఎంపిక ప్రక్రియలో ఆన్‌లైన్ రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూల ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది విద్యార్థులు తుది ఎంపికయ్యారు. ఎంపికైన వారికి గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ హోదాతో, పెనుకొండ సమీపంలోని అమ్మవా రిపల్లి వద్ద గల కంపెనీలో నియామకాలు లభించనున్నాయి. వార్షిక వేతనం రూ.2.4 లక్షలు (ఎల్‌పిఎ)గా నిర్ణయించారు. ఈ ఎంపిక ప్రక్రియను సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ మల్లికార్జున హెచ్‌ఆర్ ఎగ్జిక్యూ టివ్ విశ్వనాథ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు మాట్లాడుతూ..మా విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ప్లేస్‌మెంట్ పొందడం గర్వకారణం. పీవీకేకే ఎల్లప్పుడూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నైపుణ్యాల పరంగా శిక్షణ అందించడంలో ముందుంటుంది అని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మాట్లాడుతూ. .ప్రతిష్టాత్మక సంస్థల్లో విద్యార్థులు ప్లేస్‌మెంట్ సాధించడం మా కళాశాల ప్రతిభకు నిద ర్శనం. ఈ అవకాశాలు విద్యార్థుల కెరీర్‌కు బలమైన పునాది వేస్తాయి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్ర మాన్ని ప్లేస్‌మెంట్ విభాగం డీన్ డా.సి భానుకిరణ్ సమన్వ యం చేశారు.



ఇంటర్వ్యూలో ఎంపికైన విద్యార్థులతో కళాశాల, ప్లేస్‌మెంట్ ప్రతినిధులు

# మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలి : ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల వేతన సవరణ కమిటీ ఏర్పాటు చేసి వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి, చెల్లించవలసిన 4 డిఏలను వెంటనే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కంబదూర్, కుందుర్పి, శెట్టూరు మండలంలో పలు పాఠశాలను సందర్శిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన 25 వేల కోట్ల బకాయిలలో కేవలం సుమారు 6000 కోట్లు మాత్రమే చెల్లించిందని, కనీసం ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్, ఏపీజిఎల్ఐ సొమ్ము అవసరం మేరకు మంజూరు చేయడం లేదని, పెన్షనర్ల గ్రాట్యుటీ సంపాదిత సెలవు నగదు మంజూరు తీవ్ర కాలయాపన జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తరువు 57 ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడం, జూనియర్ కళాశాలల అధ్యాపకులుగా 40 పంచాయతీ రాజ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతి కల్పించడం, డిఇఒ పుల్‌లోని భాషా పండితులు, పీఈటీల ప్రమోషన్లు, ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు మాతృభాషలో విద్యాబోధన, హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో రెగ్యులర్ ప్రాతిపదికన పిజిటి నియామకాలు ప్రభుత్వం చేయాలని, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రిస్వామి కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి సేవలు వెంటనే అమలు చేయాలి - ఆల్ ఇండియా లాయర్ యూనియన్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సేవలో నిలిచిన ఆర్ డి టి కోసం రేపే నిర్ణయం కావాలి - ఖచ్చితమైన ప్రకటన చేసి ఎఫ్ సి ర్ రీన్యువల్ మంజూరు కూటమి సర్కార్ కచ్చితమైన హామీ ప్రకటన చేయాలి ఏ ఐ ఎల్ యు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం బార్ అసోసియేషన్ హాల్ నందు పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర నాయకులు సూర్య చంద్ర యాదవ్, జిల్లా కార్యదర్శి సతీష్, అధ్యక్షులు వీరు యాదవ్ మాట్లాడుతు నమా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు అత్యంత ప్రాధాన్యమైన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) కు సంబంధించిన ఎఫ్ సి ఆర్ ఏ రీన్యువల్ అంశంపై మా కూటమి ప్రభుత్వ వైఖరిని రేపటి మీటింగ్‌లో స్పష్టంగా ప్రకటించాల్సిన అవసరం ఉంది అన్నారు. కరువు నుండి జిల్లా ప్రజలను అనేక ఆదుకున్న ఆర్డిటి సంస్థను కాపాడుకుందాం మన అభివృద్ధి కోసం నిలబడ్డ ఈ సంస్థను కాపాడటంలో రాజకీయాలకు, కులాల కు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు రండి.1969లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించబడిన ఈ సంస్థ, తెలుగు రాష్ట్రాల లక్షలాది కుటుంబాలకు ఇప్పటివరకు లబ్ధి చేకూర్చింది. ప్రస్తుతం:3,000 మంది ఉద్యోగులను నేరుగా నియమించుకొని,ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల 3,500 గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తూ,విద్య, వైద్య సేవలు, క్రీడలు, మహిళా ఉపాధి, పర్యావరణ సంరక్షణ, గృహ నిర్మాణం, పేద రైతులకు పండ్ల తోటలు, వికలాంగు లకు సహకారం వంటి అనేక రంగాలలో అపారమైన సేవలను అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఈ సంస్థకు అవసరమైన విదేశీ నిధుల ఎఫ్ సి ఆర్ ఏ రీన్యువల్ మంజూరు చేస్తోంది. కానీ, గత సంవత్సరం నుండి దానిని పెండింగ్‌లో ఉంచడం వలన ఆర్ డి టి అన్ని సేవా కార్యక్రమాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.అందువల్ల, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ రీన్యువల్ చేపట్టాలని ఏ ఐ ఎల్ యు గట్టిగా డిమాండ్ చేస్తోంది.రేపు స్పష్టమైన ప్రకటన చేయకపోతే ఈ ఉద్య మంలో ఆర్ డి టి పట్ల ప్రేమ కలిగినవారిని మరియు ద్వారా లబ్ధి పొందినవారు, పేదరికంలో ఉన్న తెలుగు ప్రజల అభివృద్ధి కోసం ఆరాటపడే ప్రతి ఒక్కరూని కలిసి భాగస్వామ్యం చేసుకొని పెద్ద ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ పత్రికా సమావేశంలో ఐలు నాయకులు ప్రకాష్, నాగరాజు, అశోక్, మలేష్ గౌడ్,లక్ష్మణ్, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన ఆల్ ఇండియా లాయర్స్

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

## - వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ప్రవాస నేతలు



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఎన్‌ఆర్‌ఐ నేతలు



ఎన్‌ఆర్‌ఐ నేతలతో కలిసి వైఎస్ జగన్‌తో ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగనమోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రవాసాంధ్ర నేతలు కలిశారు. ఈ అవకాశాన్ని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్‌ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి సమన్వయం చేసి ప్రవాస నేతలను ప్రత్యేకంగా పరిచయం చేశారు. ప్రవాస నేతలు పార్టీ బలోపేతానికి తమ కృషిని మరింత పెంచుతామని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడమే వారి ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా వైఎస్ఆర్‌సిపి కార్యక లాపాల వేగాన్ని పెంచేందుకు వారు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో యు ఎస్ఏ నుంచి సునీల్, ప్రణీతరెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, యుకె నుంచి గోపాల్‌రెడ్డి, రఘురామిరెడ్డి, గాండ్ల వెంకట్, కెనడా నుంచి బహుసాని హారతి రెడ్డి, ఎళ్ల వాసుదేవరెడ్డి, ఐర్లాండ్ నుంచి సిడిపుడి వమ్మీదర్‌రెడ్డి, ఆస్ట్రేలియా నుంచి మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందు అవకాశం ఇచ్చినందుకు, సమన్వయం చేసేందుకు అవకాశం ఇచ్చినందుకు ప్రవాస నేతలు ఆలూరు సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ విజయోత్సవ సభను విజయవంతం చేయండి

శింగనమల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



యాటా వెంకట సుబ్బన్న

జిల్లాకేంద్రంలో బుధవారం జరగనున్న సూపర్‌సిక్స్ -సూపర్‌హిట్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని టిడిపి మాజీ జిల్లా లీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు యాటా వెంకట సుబ్బన్న పేర్కొన్నారు. మం గళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కూటమి ప్రభుత్వ నేతలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగం గా సూపర్‌సిక్స్ పథకాలు అన్ని అమలు చేయడంతో నేడు (బుధవారం) నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు హాజరవుతారని, జిల్లా వ్యా ప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కూటమి నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## జీతం కోసం టీచర్ పోరాటం డీఈఓ ఆఫీస్ ఎదుట టీచర్ సోమశేఖర్ నిరసన

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త జీతం కోసం హిందీ టీచర్ సోమశేఖర్ మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తాను 6 1 1989 న ఎం.పి.ఆర్ డ్యాం లో ఉన్న నిర్మల స్కూల్ లో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా జాయిన్ అయ్యాను. 2003లో స్కూల్ కరస్పాం డెంట్ కుమారుడు పి. ధీరజ్ రెడ్డి పరీక్షల్లో కాపీ కొడుతుంటే తాను పట్టుకున్నానని, దీంతో అతనికి నేను క్షమాపణ చెప్పాలని యాజమాన్యం పట్టుపట్టిందన్నారు. ఆ తర్వాత 2004లో వారికి బీఈడీ కాలేజ్ వచ్చిందని, అందులో ఫ్యాకల్టీగా చూపుకోవడానికి నా భార్య ఎంఈడి సర్టిఫికెట్ ని అడిగారని, ఈ రెండింటికి తాను నిరాకరించడం జరిగింద న్నారు. దీనిని యాజమాన్యం మనసులో పెట్టుకొని 2005 మార్చి 1 నుండి విధులకు రాకుండా అడ్డుకున్నారన్నారు. అప్పటి నుండి 2012 మే 12 వరకు తనకు జీతం ఇవ్వలేదన్నారు. ఆ తర్వాత కోర్టు ఆదేశాలతో జాయిన్ అయ్యా నన్నారు. కానీ సర్వీస్ రెగ్యులరైజ్ చేయలేదన్నారు. ఆ తర్వాత 2013 అక్టోబరు లో మెడికల్ లీవ్ పెట్టినానని, అప్పుడు లీవ్ లెటర్‌ను అధికారు లకు పంపకుండా చించి పారేశారన్నారు. ఆ తర్వాత నా పోస్టును గవర్నమెంట్ కు సరెండర్ చేస్తూ జీతాలు నిలిపివేశారన్నారు. అప్పుడు 50 రోజుల నిరాహార దీక్ష ఫలితంగా విధులు జాయిన్ అయ్యాను. తనకు జరిగి న అన్యాయంపై గత 21 సంవత్సరాలుగా జిల్లా విద్యాశాఖ అధికారి, ఆర్జెడి కార్యాలయం చుట్టూ తిరుగుతూ వినతి పత్రాలు అందజేయడం జరిగిం దన్నారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ కి కూడా అందజేయడం జరిగిం దన్నారు. కానీ ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. నిర్మల స్కూల్ కరస్పాండెంట్ ను తొలగించి ఆస్థానంలో స్పెషల్ ఆఫీసర్ ని నియమించమని ఆర్జేడిని ఆదేశిస్తూ 1811 2011 న విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. కమిషనర్ ఉత్తర్వులను అమలు చేయాలని 452012 న ఆర్జేడీ డీఈఓ కు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా ఓల్డ్ పే స్కేల్ చేయటం కష్టంగా ఉన్న కారణంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వారు 912019 మరియు 112020 లో తన సర్వీసును రెగ్యులరైజేషన్ చేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన కూడా ఫలితం లేదన్నారు. ఆర్జెడి ఉత్తర్వులు ద్వారా పి ఆర్ సి లను సవరిస్తూ సబ్సెంట్ అరియర్స్‌ని చట్ట ప్రకారం చేయమని ఆదేశించి ఉన్నారన్నారు. అప్పుడు నాటి డిఈఓ నా జీతభత్య ములు చెల్లించుటకు ప్రభుత్వ నియమనిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటామని ఒక పత్రికకు తెలియజేశారన్నారు. కానీ ఇప్పటికీ ఫలితం లేదన్నారు. 2017లో హెచ్‌ఎం గా ప్రమోషన్ రానున్న సమయంలో నాపై ఏదో ఒక కేసు పెండింగ్లో ఉందని ప్రమోషన్ ఇవ్వలేదని డీఈఓ కార్యాలయం అధికారులు తెలుపుగా 239 2017 న నాపై ఏ కేసు నమోదు కాలేదని అఫ్పడవిట్ ద్వారా డీఈఓ కు తెలియజేశానన్నారు. అసత్యాలు తప్ప సత్యాలు చెప్పటం రాని, అలాగే 2011లోనే తొలగించబడాల్సిన కరస్పాండెంట్ అవినీతిగా డీఈవో ఆశీస్సులతో కొనసాగుతూ... చెప్పిన మాటకు విలువ నిచ్చారు. కానీ నా బాధను పట్టించుకోలేదన్నారు. కనీసం ఇప్పటికైనా నా సమస్యను పరిష్కరిస్తా రా లేదా అని విద్యాశాఖ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. లేనిపక్షంలో నా భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తానని హెచ్చరించారు.




డీఈఓ ఆఫీస్ ఎదుట నిరసన తెలుపుతున్న బాధిత టీచర్ సోమశేఖర్

# అనంత ప్రజలపై చంద్రబాబు చల్లని చూపు చూసేనా

**( మొదటి పేజీ తరువాయి )** రైతుల్లో ఉంది. నీరు వృథా కాకుండా ప్రధాన కాలువ లైనింగ్ పనులు చేశామని కూటమి ప్రభుత్వ నేతలు చెబుతుంటే కుప్పంకు నీళ్లు తీసుకెళ్లేందుకే లైనింగ్ పనులు చేశారని, భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా హంద్రీనీవా ప్రధానకాలవను ఇంకా ఎక్కువ సామర్థ్యంతో నీరు వచ్చే విధంగా వెడల్పు వచ్చే విధంగా లైనింగ్ పనులు చేస్తే బాగుండేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం హంద్రీనీవా కాలవలకు పిల్ల కాలవలు తవ్వి చెరువులకు నీరు సంవృద్ధిగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు హంద్రీనీవా కింద పంట పొలాలకు, ఆయకట్టుకు సాగు నీరు ఇచ్చేందుకు దశల వారీగా చర్యలు తీసుకోవాలని, అనంతపురం సభ ద్వారా సీఎం హామీ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అదే విధంగా హంద్రీనీవా పథకానికి అనుబంధంగా బిటిపి ప్రాజెక్టును, పేరూరు ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు తగిన నిధులు ఇచ్చేందుకు ఈ సభ ద్వారా సీఎం, డిప్యూటీ సీఎం తగిన హామీ ఇవ్వాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. యాడికి కాలవ కింద కాలవలు తవ్వారని చివరి ఆయకట్టుకు నీరు పోకపోవడంతో కాలువలే పూడిపోయే పరిస్థితి నెలకొందని యాడికి కాలవ విషయంలో కూడా సీఎం శ్రద్ద చూపాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగు నీటి సౌకర్యాలపైన సీఎం స్పందించాలని అన్నదాతలు కోరుతున్నారు.

ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్‌పై చంద్రబాబు స్పందించేనా..?

అనంతపురం జిల్లాలో దశాబ్దాల కాలం నుంచి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ అనుమతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం వద్ద సమస్య పెండింగ్‌లో ఉంది. ఈ సమస్యపై జిల్లా ప్రజా ప్రతినిధులు కేంద్రాన్ని కలిసి విన్నవించినా, ఇంత వరకు అతీగతి లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ర్పభుత్వం ద్వారా పి-4 పథకం కింద పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు, ఇతర సంస్థల ద్వారా దత్తత తీసుకునే కార్యక్రమాలను ఇతర సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. పి-4 పథకం తరహాలోనే ఆర్డిటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నందున ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్ ఇప్పించే విషయంలో ఎందుకు జాప్యం జరుగుతుందో అనంతపురం బహిరంగ సభ ద్వారా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ తగిన రీతిలో స్పందించి జిల్లా ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. జిల్లాల విభజన సమయంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో పుట్టపర్తి కేంద్రంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం ఏర్పడింది. ప్రస్తుతం జిల్లాల విభజన, జిల్లాలకు కొత్తపేర్లు తదితర విషయాల్లో కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నందున శ్రీ సత్యసాయి జిల్లా పేరును అలాగే కొనసాగిస్తూ జిల్లా కేంద్రాన్ని హిందూపురంకి మార్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. దివంగత నేత ఎన్టీ రామారావు ప్రాతినిథ్యం వహించినందున, ప్రస్తుతం ఎమ్మెల్యే బాలకృష్ణ ఉన్నందున శ్రీ సత్యసాయి జిల్లాకు హిందూపురం కేంద్రంగా చేయబోతున్నారని చర్చ నడుస్తోంది. ఈ విషయం అధికార పార్టీలోనే భిన్నాభిప్రాయం ఉంది. ఈ విషయంపై కూడా సీఎం చంద్రబాబునాయుడు అనంతపురం సభలో క్లారిటీ ఇస్తారా లేదా అన్నది వేచి చూడాలి. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత జనవరి, ఫిబ్రవరి నెలలో ఉపాధిహామీ నిధులతో పంచాయితీ రాజ్ కింద మండలాల్లో రహదారుల పనులను పూర్తి చేశారు. ఎక్కువ కూటమి ప్రభుత్వంలోని కార్యకర్తలు, కింద స్థాయి నాయకులు చేశారు. పనులు చేముకానీ, బిల్లులు ఇవ్వడం లేదని కింది స్థాయి కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా పలు నియోజకవర్గాల్లో కొంత మంది ఎమ్మెల్యేలు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, వారి గురించి మాత్రమే ఆలోచిస్తున్నారని, కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలను అసలు ఏ మాత్రం పట్టించు కోవడం లేదని కొన్ని నిజయోకవర్గాల్లో బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మెల్యేలు తమ అప్పులను పెంపొందించుకునేందుకు నయానా భయానా ముందుకు పోతున్నారని పార్టీ కోసం జెండాను మోసిన కార్యకర్తల గురించి ఆలోచించడం లేదని, ఈ విషయంలో పార్టీ కార్యకర్తల గురించి సీఎం చంద్రబాబునాయుడు ఆలోచించాలని టిడిపి వర్గాలు కోరుతున్నాయి. అదే విధంగా జనసేన పార్టీలో కూడా తమకు కింది స్థాయిలో కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్యత లభించడం లేదని కొంత మంది ఎమ్మెల్యేలు తమకు పదవులు రాకుండామోకాళ్లు అడ్డుకుంటున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇలాంటి పలు సమస్యలపైన అనంతపురం సభ ద్వారా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తారని జిల్లా ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

04ATP09_04ATP09.qxd 09-09-2025 PM 11:06 Page 1



# బృందావనంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులకు అల్పాహార విందు ఇచ్చిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

## - మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే అల్లుడు రాహుల్ ఆదిత్య






ఎమ్మెల్యే ఎమ్మెల్యేని సురేంద్రబాబు ఇంటిలో విందుకు హాజరైన మంత్రులు ఇతర ముఖ్యులు

అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కేంద్రం శ్రీనగర్ కాలనీ జీఎమ్ఆర్ గ్రౌండ్స్ ఇంద్రప్రస్థలో, ఈనెల 10 తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్–సూపర్ హిట్ బహిరంగ సభ కోసం విచ్చేసిన రాష్ట్ర మంత్రులు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, హోమ్ మంత్రి వంగలపుడి అనిత, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్, కిలారీ రాజేష్, శాప్ చైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, పల్లె సిందురా రెడ్డి, దగ్గుబాటి వెంకట ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, పత్తిపాటి పుల్లారావు, ఎన్ అమరనాథ్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే అరని శ్రీనివాసులు, ఏలూరు సాంబశివారెడ్డి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదేళ్ల బ్రహ్మం చౌదరి, పులివర్తి నాని, టీడీపీ ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ప్రత్యేకంగా తన స్వగృహం బృందావనానికి ఆహ్వానించి అల్పాహార విందును ఏర్పాటు చేశారు..ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన స్వగృహానికి విచ్చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులను దగ్గరుండి స్వాగతం పలికారు. తన అల్లుడు రాహుల్ ఆదిత్య మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులను శాలవాలతో ఘనంగా సత్కరించారు.

# ముఖ్యమంత్రి సభకు తరలి రండి. టిడిపి శ్రేణులకు ఎమ్మెల్యే కాలవ పిలుపు



కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతున్న కాలవ

రాయదుర్గం సెప్టెంబర్ 09 ప్రభాతవార్త

అనంతపురంలో ఈనెల 10న నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతానికి భారీ ఎత్తున తరలిరావాలని టిడిపి శ్రేణులకు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి సభ సన్నద్ధంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జగన్ నయవంచనతో ఐదేళ్ల వైకాపా పాలనలో రాయలసీమ తీవ్రంగా నష్టపోయిందని, రాష్ట్రాన్ని నిలువునా దోపిడీ చేశారని ఆరోపించారు. వైకాపా రాక్షస పాలనతో విసిగిపోయిన ప్రజలు 2024 ఎన్నికల్లో అఖండ మెజారిటీతో కూటమి పాలనకు పట్టం కట్టారన్నారు. ప్రజలకు నచ్చిన, మెచ్చిన విధంగా సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించిందన్నారు. ప్రజలు ఆశించిన దానికంటే మిన్నగా ముఖ్యమంత్రి చంద్రబాబు పేదరిక నిర్మూలనకు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో ఇప్పటికే ఐదింటిని అమలు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన అనంతపురంలో నిర్వహిస్తున్న "సూపర్ సిక్స్ సూపర్ హిట్" సమావేశం ఓ చారిత్రాత్మక సభగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 15 నెలల్లో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చెప్పుకునే ఓ చక్కటి వేదిక అవుతుందన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో అనంతపురం జిల్లాతో పాటు రాయలసీమ అభివృద్ధికి నిర్దేశించిన అనేక అంశాలు వివరించడం జరుగుతుందన్నారు. అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్బుగా మార్చటానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని తెలియజేశారు. గోదావరి కృష్ణ నదుల అనుసంధానం ద్వారా హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులకు నీటిని తరలించి సీమను సస్యశ్యా మలం చేయబోతున్నారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కూటమి ప్రభుత్వంలోని మూడు పార్టీల ముఖ్య నాయకులు రాష్ట్ర భవిష్యత్తుపై ఓ భరోసా కల్పించనున్నారన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజలకు ఒక నిజమైన నమ్మకం, విశ్వాసాన్ని ఈ సభ ద్వారా కల్పించడం జరుగుతుందన్నారు. అత్యంత కీలకమైన సభలో పాల్గొనేందుకు ఇప్పటికే గ్రామాలు, మండలాల వారీగా నాయకులతో చర్చించి అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. యువకులు, మహిళలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులు భారీ ఎత్తున తరలివచ్చి సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని పిలుపుని చ్చారు. రాయదుర్గం నుండి భారీ ఎత్తున జనాలు తరలి రావడా నికి ఉత్సాహం చూపు తుండ టం ఆనందం కలిగిస్తోందని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరావు పేర్కొన్నారు. గ్రామాల నుండి బయలుదేరే వారంతా తమకు సూచించిన ప్రాంతాలకు ఉదయం త్వరగా చేరుకోవాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల్లోగా సభకు చేరుకోగలిగితే అందరూ కూర్చోటానికి వీలవుతుంద న్నారు. పార్టీ నాయకులు ఎవరికి వారుగా బాధ్యతలు స్వీకరించి మీ పరిధి లోని వారందరినీ సభకు తరలించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలియ జేశారు. కలసికట్టుగా జయప్రదం చేద్దాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా బాధ్యతలు నిర్వర్తించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు.డీ. హీరేహల్ మండలం మురిడి గ్రామంలో మంగళవారం ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి దేవినేని ఉమామహే శ్వరరావు, తెలుగు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఇతరులతో కలిసి ఉదయం మురడి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు, పూజారులు నేతలకు అపూర్వ స్వాగతం పలికారు. స్వామి వారి ఆశీర్వాదములతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం టిడిపి నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారీ స్థాయిలో మూడు పార్టీల నాయకులతో కలసి నిర్వహిస్తున్న సభ చరిత్రలో నిలిచిపో తుందన్నారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబు, ఇతర రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటున్న సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ కురుబ హను మంతు, బండి చిన్న పోరాళ్ల పురుషోత్తం, గాజుల వెంకటేశులు, కడ్డిపూడి మహబాబ్ బాషా, బండి భారతి, ప్రశాంతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## అప్పుల ఊబిలో ఉన్న ఏపికి చంద్రబాబు ఆక్సిజన్ ఇస్తున్నారు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సమగ్రాభివృద్ధి అనంతలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభను జయప్రదం చేయండి పుట్టపర్తి నియోజ కవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



మాట్లాడుతున్న శాసన సభ్యులు పల్లె సింధూర రెడ్డి



హరిప్రసాద్‌చే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి

కొత్తచెరువు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త.

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి న 15 నెలలు లోపే సూపర్ సిక్స్ పథకాలను దాదాపు 90 శాతం అమలు చేసి రైతుల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడు తుందని పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువు మార్కెట్ యార్డ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కొత్త చెరువు ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు అప్ప కొండ ప్ప గారి హరిప్రసాద్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుల ఊబిలో ఉన్న ఏపీ కి సీఎం చంద్రబాబు ఆక్సి జన్ ఇస్తున్నారు గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టి ఈ రాష్ట్రాన్ని ఐసీయూ లోకి నేట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కొనసాగుతోందని తెలిపారు. . సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలపడానికి అనంతపురంలో నిర్వహించిన విజయోత్సవ సభ కు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరూ ఈ సభకు హాజరై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ,బీజేపీ అధ్యక్షులు మాధవ్‌తో పాటు కూటమి ప్రభుత్వానికి పుట్టపర్తి నియోజ కవర్గ ప్రజలకు పెద్ద ఎత్తున 350 వాహనాలకు పైబడి తరలివచ్చి కృతజ్ఞత లు తెలపాలని కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నా రు. పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుం దని చెప్పడానికి ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న సొసైటీ అధ్య క్షులు హరిప్రసాద్ ,డైరెక్టర్లు లక్ష్మీదేవి, ముసలత్ అహమ్మద్ నిదర్శనం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసారని గుర్తు చేశారు.. సంక్షేమం అభి వృద్ధి రెండో సమానంగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వేలాదిమంది నాయకులు కార్య కర్తలు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కృతజ్ఞతలు తెలపాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఫోన్ ద్వారా కోరారు.నూతనంగా ప్రమాణస్వీ కారం చేసిన సింగిల్ విండో పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరిం చారు. మండలంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్, కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ వలిపి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్ ,టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీని వాసులు, రాష్ట్ర డైరెక్టర్లు కురువ శ్రీనివాసులు వలిపి శ్రీనివాసులు , బిజెపి నాయకులు శేషాద్రి నాయుడు ,దివ్య తేజ ,మాజీ సర్పంచులు అరుణా చౌదరి మాణిక్యం బాబా , బైరాపురం సర్పంచ్ రవి ,బండ్లపల్లి మాజీ సర్పంచ్ కిష్టప్ప ,పోతులకుంట సూర్యనారాయణ, శేషప్ప ,మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ , కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పీటీసీ గఫూర్, శివప్రసాద్, విశ్రాం త ఉపాధ్యాయులు రామకృష్ణ, వెంగన్న శివయ్య నాగేం ద్రప్రసాద్ ,లాయర్ కృష్ణమూర్తి , కొత్త చెరువు మండల సాగునీటి సంఘం పాలకవర్గ సభ్యులు ,ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులు, మార్కెట్ యార్డ్ పాలక వర్గ సభ్యులు,కూటమి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల్లో సమస్యల దరువు...! నేడు జిల్లాకు ముఖ్యమంత్రి రాక



జిల్లా విద్యాశాఖ కార్యాలయం




అద్దె భవనంలో ఉన్న వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం

అనంతపురం న్యూటౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో వివిధ సమస్యలు తిష్ట వేశాయి. దీంతో ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యలు ఆయా శాఖ రాష్ట్ర శాఖ ఉన్నతాధికారులకు తెలిసిన కూడా పట్టించుకోకపోవడం గమనార్హం. బుధవారం జిల్లాకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమస్యలపై దృష్టి సారించి పరిష్కరిస్తారని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**సంక్షేమ శాఖల్లో :** సాంఘిక సంక్షేమ శాఖలో డీడీ, మూడు ఏఎస్ డబ్ల్యూ ఓ పోస్టులు, పలు వార్డెన్లు ,వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు సమయపాలన పాటించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. పనివేళల్లో బయటికి వెళ్లే సమయంలో ఉద్యోగులు మూమెంట్ రిజిస్టర్ లో కారణాలు రాస్తుండగా ఒక పర్యవేక్షకు లు ఏమి రాయొద్దు అని చెప్పి వారిని బయటికి పంపిస్తున్నారు. ఇదంతా అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. అదేవిధంగా హాస్టల్స్ లోని విద్యార్థులకు అమలు చేస్తున్న మెనూ ప్రస్తుత మార్కెట్ ధరలకు వ్యత్యా సాలు ఉండడంతో అమలు చేయడానికి వార్డెన్లు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖలో దాదాపు 30 కి పైగా వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా వర్కర్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో వార్డెన్లకు పని భారం పెరిగింది.

**కార్పొరేషన్లల్లో :** ఎస్సీ కార్పొరేషన్‌లో ఈడీ పోస్టుతో పాటు పలు పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా ఉద్యోగులకు గత ఐదు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా ఏపీఈడబ్ల్యుఐడిసి కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు కూడా దాదాపు 6 నెలలుగా జీతాలు రావడం లేదు.

**జిల్లా విద్యా శాఖలో :** జిల్లా విద్యాశాఖ లో రెండు డిప్యూటీ డీఈవో, 8 ఎం ఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఎంఈఓలు, హెచ్ ఎంలు, స్కూల్ అసిస్టెంట్లకు అద నపు బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా గత కొన్ని నెలలుగా జూనియర్ అసిస్టెంట్ పదోన్నతులు ఇవ్వడం లేదు. దీంతో పదోన్నతి పొందే ఉద్యోగులు కార్యాలయం చుట్టూ తిరు గుతున్నారు. అదేవిధంగా సమగ్రశిక్షలో సెక్టోరియల్ పోస్టులు భర్తీ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. దీంతో ఇతర ఉద్యోగులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో పని ఒత్తిడికి గురవుతున్నారు.

**రిజిస్ట్రేషన్ శాఖలో :** ఉమ్మడి అనంతపురం జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో చాలా సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు పక్కా భవనాలు లేవు. దీంతో ప్రైవేట్ భవనాల్లో పాలన కొనసాగిస్తున్నారు. అక్కడ ఉద్యోగులకు వసతుల లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా అనంతపురం జాయింట్ 1, రూరల్, కళ్యాణదుర్గం,గుత్తి, తాడిపత్రి, చిలమత్తూరు, తనకల్లు సబ్ రిజిస్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

**గృహ నిర్మాణ శాఖలో :** జిల్లా గృహ నిర్మాణ శాఖలో పీడీ,పలు డీఈ, ఏఈ , కింద స్థాయి ఉద్యోగుల పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో ఇతర అధికారులు ఉద్యోగులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో పని ఒత్తిడికి గురవుతున్నారు. అదేవిధంగా గత కొన్ని నెలలుగా వాహనాలు, గోడౌన్ అద్దెలు కూడా చెల్లించడం లేదు.

**డిఆర్డిఏ లో :** డిఆర్డిఏ పీడీ పోస్టు గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉంది. దీంతో సమగ్ర శిక్ష ఏపీసీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా మరికొన్ని పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి.

**డ్వామా లో :** జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) లో ఫైనాన్స్ మేనేజర్, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్, అనంతపురం, తాడిపత్రి ఏపీడీ పోస్టులతో పాటు పలు ఏపీవో పోస్టులు కూడా గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్నాయి. ఇతర అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో పని ఒత్తిడికి గురవుతున్నారు.

**వాణిజ్య పన్నుల శాఖలో :** అనంతపురం డివిజన్ పరిధిలోని వాణిజ్య పన్నుల శాఖ జేసీ , డీసీ, సీటీఓ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. దీంతో సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రభుత్వశాఖల్లోని ఉద్యోగులు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. బుధవారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ కార్యక్రమానికి జిల్లాకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇప్పటికే జిల్లాకు చేరుకున్న పలు శాఖలో మంత్రులు జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో ఉన్న సమస్యల పైన దృష్టి సారించి పరిష్కరిస్తారని ఆయా శాఖలోని పలు ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విజయోత్సవ సభను విజయవంతం చేద్దాం



ఎమ్మెల్యే కాలవ బృందం కు స్వాగతం పలుకుతున్న దృశ్యం



ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బృందం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ



మాట్లాడుతున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

డి.హిరెహాళ్ సెప్టెంబరు 9 ప్రభాతవార్త

సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభను అందరం కలిసికట్టుగా విజయవంతం చేద్దాం అని తెదేపా శ్రేణులకు రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంలో మండల తెదేపా కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం కు ఆయన పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు, తెలుగు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రసంగిస్తూ మనమందరం సమిష్టిగా బాధ్యతగా వ్యవహరించి విజయోత్సవ సభకు తరలి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకోవా ల్సి న అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కాలవ సూచించారు.

సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, మంత్రులు, ఎమ్మెల్యే బాలకృష్ణతో పాటు ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అనుబంధ సంస్థల నాయకులు ఈ సమావేశంకు హాజరవుతారని ఇది చరిత్రలో నిలిచిపోయే విజయో త్సవ సభగా ఆయన అభివర్ణించారు. సభకు సంతరించుకున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని మండలంలోని వివిధ గ్రామాల నుండి జనం ను పెద్ద సంఖ్యలో తరలించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ మండలం నుండి మూడు వేల మందికి పైగా తరలివచ్చేలా చూసుకోవాల్సి న బాధ్యత నాయకులు, కార్యకర్తలదేనని ఆయన తెలిపారు. ఈ విజయోత్సవ మహాసభ స్థానిక సంస్థల ఎన్నికలకు నాంది కానుందని ప్రతి తెదేపా నాయకుడు, కార్యకర్త స్ఫూర్తితో ముందుకెళ్తూ సభ జయప్రదం చేసేందుకు నడుం బిగించాలని ఆయన కార్యకర్తలు, నాయకులకు పలు సూచనలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారీ స్థాయిలో తెదేపా, జనసేన, బిజెపి పార్టీలు కలిపి నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ మంత్రి దేవినేని ఉమామహే శ్వరరావు మాట్లాడుతూ అత్యంత కీలకమైన సభలో పాల్గొనేందుకు ఇప్పటికే గ్రామాలు, మండలాల వారీగా నాయకులతో చర్చించి అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. యువకులు, మహిళలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులు భారీ ఎత్తున తరలివచ్చి సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. రాయదుర్గం నుండి భారీ ఎత్తున జనాలు తరలి రావడానికి ఉత్సాహం చూపుతుండటం ఆనందం కలిగిస్తోందని మాజీ మంత్రి దేవినేని పేర్కొన్నారు. గ్రామాల నుండి బయలుదేరే వారంతా తమకు సూచించిన ప్రాంతాలకు ఉదయం విధిగా చేరుకోవాలని, మధ్యాహ్నం 12 గంటల్లోగా సభకు చేరుకోగలిగితే అందరూ కూర్చోటానికి వీలవుతుందని ఆయన తెలిపారు. పార్టీ నాయకులు ఎవరికి వారుగా బాధ్యతలు స్వీకరించి మీ పరిధిలోని వారందరినీ సభకు తరలించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు. ప్రయాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఎక్కడా ఎవరికీ ఎలాంటి ఘట నలు సంభవించకుండా సభకు చేరుకొని నియోజకవర్గాల వారీగా కేటాయించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే మీ బస్సులు ఇతర వాహనాలు ఆపుకో వాలని ఆయన చెప్పారు. సమావేశం కు ముందుగా ఉదయం ఆలయ మాజీ ధర్మకర్త పెద్దమడి వెంకటరెడ్డి, ఆలయ నిర్వాహకులు, పూజారులు ఎమ్మెల్యే కాలవతో పాటు ఇతర నేతలకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు నేతలను మూలవిరాట్ స్వామివారి సన్నిధికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ ఎంపిటిసి గంగాధర, ఎంపీటీసీ మొండి మల్లికార్జున, సర్పంచ రుద్రేశ్ మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టిగా పనిచేసి ప్రజలను సమావేశానికి తీసుకురండి

## ప్రజలకు ఇబ్బంది లేకుండా భోజనం, తాగునీరు, బిస్కెట్లు అందుబాటులో ఉంచండి - మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గానికి అవసరమైన నిధులు మంజూరు చేయండి - ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం టిడిపి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన మంత్రులు



నియోజకవర్గ సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

అనంతపురం జిల్లా కేంద్రంలో ఈనెల 10వ తేదీన శ్రీనగర్ కాలనీ జీఎమ్ ఆర్ గ్రౌండ్స్ ఇంద్రప్రస్థలో జరిగే ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ భారీ బహిరంగ సభకు నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మున్సి పాలిటీ ప్రజలు తరలి వచ్చేందుకు 480 బస్సులు కేటాయించామని, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. ఇంకా అవసరమైన వాహనాలను సమకూరుస్తారని ప్రతి వాహనంలో కూడా వారికి అవరమైన తాగు నీరు సమయానికి భోజనం, బిస్కెట్లు సిద్ధం చేసుకోవాలని ఉదయం 11.00 గంటలకే వాహనాలు అన్ని బయలుదేరి సభా వేదికకు చేరుకునేలా చూడాలని మంత్రులు పురపాలక శాఖ మంత్రి నారాయణ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ కోసం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కళ్యాణదుర్గం ప్రజావేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసిం హారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్యరెడ్డిలు పాల్గొని జిల్లాలో జరుగుతున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.. ఇప్పటికే నియో జకవర్గంలో ఏఏ గ్రామాలకు ఎన్ని బస్సులు కావాలని అనేది సిద్ధం చేసుకున్నారు గనుక వారిని నేరుగా సభా వేదికకు తీసుకువచ్చి తిరిగి తీసు కువెళ్లే బాధ్యత నాయకులు చూసుకోవాలన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఇక్కడకు వచ్చిన ముగ్గురు మంత్రులు మా నియోజకవర్గానికి మున్సిపాలిటీకి ఎక్కువ నిధులు ఇవ్వాలని, వ్యవసాయా నికి అవసరమైన ట్రాన్స్ఫార్మర్స్ ఇవ్వాలని, అదే విదంగా నియోజకవర్గానికి కొత్త బస్సులు కేటాయించి, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సులు నడపాలని విన్నవిం చారు.. మరి ముఖ్యంగా ఈ ప్రాంత జీవనాడి బీటీపీకి నిధులు మంజూరు చేసేలా క్యాబినెట్మీటింగ్ లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించా రు.. తప్పకుండా రేపటి సభ విజయవంతం కోసం కళ్యాణదుర్గం. నియోజక వర్గం నుంచి అందరి కంటే ఎక్కువగా ప్రజలను తీసుకువచ్చే ఏర్పా ట్లు మా నాయకులు దగ్గరుండి తీసుకువస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, కంబదూరు కరణం రామ్మోహన్ చౌదరి, మండల కన్వీనర్లుగోళ్ళ వెంకటేశులు ధనుంజయ శ్రీరాములు శివన్న టిఆర్ తిప్పేస్వామి వివిధ మండలాల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నమ్మిన వారికి బతుకు నిచ్చే బలిజలం

## - రాష్ట్రంలో శాసించే స్థాయిలో ఉన్నాం రాణిద్దాం - రాయల రాజసంతో..."నరసింహారావు"కు పల్లె పల్లెలో స్వాగతం - ఆ రెండు పంచాయితీ గ్రామాల్లో పర్యటించిన...టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, బలిజ నేత నరసింహారావు - బాచన్నపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో...బలిజలతో ఆత్మీయ సమావేశం - గజమాలలతో సన్మానం, మంగళ హారతులతో స్వాగతం



గజమాలతో సన్మానిస్తున్న బలిజ నేతలు కిష్ట. సంతోష్



గ్రామాల్లో పాదయాత్రగా వెళుతున్న దృశ్యం

గోరంట్ల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో బలిజ మరియు కాపులు శాచించే స్థాయిలో జనాభా వున్నామని ఐకమత్యం చాటుకుంటే అన్ని రంగాల్లో రాణించగలమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర బలిజ సంఘం నేత, పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నరసింహారావు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గం పర్యటనలో భాగంగా మంగళవారం గోరంట్ల మండ లంలోని బలిజి సామాజిక వర్గం ఎక్కువగా వున్న పలు గ్రామాల్లో వారి ఆహ్వానం మేరకు ఆయన పర్యటిం చారు. రాయల వారసత్వం పుచ్చు కున్న బలిజ సామాజిక వర్గ అగ్రనేత, కూటమి ప్రభుత్వం నియమించిన పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరసింహారావుకు గోరంట్ల మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణదేవరాయ వారసులు బలిజ సంఘ శ్రేణులు ఆయనకు అడుగడుగునా ఘనస్వాగతం పలుకుతూ సన్మానించారు. గోరంట్ల మండలంలోని వడిగేపల్లి, వానవోలు పంచాయతీ గ్రామాల్లో మండల బలిజ సంఘం ఆహ్వానం మేరకు పలు గ్రామాల్లో నరసింహారావు పర్యటించారు. గోరంట్ల మండలంలోని వడిగేపల్లి పంచాయతీలోని గొల్లపల్లి గ్రామంలో స్థానిక సర్పంచు నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమా వేశానికి నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆ పంచాయతీ బలిజ సంఘం నాయకులు ఆయనను శాలువాలు, పూలమా లలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం మండలంలోని వానవోలు పంచాయతీ పరిధిలోని బాచన్నపల్లి, గుంటిపల్లి, వానవోలు గ్రామాల బలిజ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు నరసింహారావు ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక బలిజ సంఘం పెద్దలు బాచన్నపల్లి కృష్ణమూర్తి, జనసేన సంతోష్‌కుమార్, ఆదినారాయణ, శేషాద్రి శ్రీని వాసులు, శేషాద్రి కరుణాకర్, గుంటిపల్లి నగేష్, ఈశ్వర, లక్ష్మి నారాయ ణరెడ్డి, తిరుపాల్, కేశవరెడ్డి, ఉగ్రారంపల్లి ఆంజనేయులు, వానవోలు గాజుల వెంకటేష్ తదితరుల ఆధ్వర్యంలో ఆయ నకు బాచన్నపల్లి గ్రామంలో ఘనస్వా తం పలికారు. బాచన్న పల్లి గ్రామంలో కృష్ణమూర్తి, సంతోష్‌కుమార్‌లు నర సింహరావు, సోమశేఖ ర్‌లకు శాలువాలు కప్పి గజమాలలు వేసి సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాచన్నపల్లి బలిజలు అత్యధి కంగా ఉన్న వీధుల్లో ఆయన సంఘం పెద్దలతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమలో బలిజల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సిద్ధం గా వుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ బలిజలకు కాపు లకు ఒక బ్రాండ్ అంబాసిడర్ అని వారి పాలనలో బలిజలు అన్ని రంగాల్లో రాణిస్తారని ఆయన పేర్కొన్నారు. బలిజల కష్టసుఖాలు గ్రామ స్థాయిలో నిశితంగా గమనిస్తున్నామని ఈ అంశాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి తమ వంతుగా బలిజల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింపల్లి పసుపులేటి శ్రీనివాసులు, స్టూడి యో హరి, గాజుల వేణుగో పాల్, పసుపులేటి శ్రీనివాసులు, సర్పంచు నరసింహమూర్తి, కమ్మవారిపల్లి శ్యామ్, కిషోర్ రాయల్, కమ్మవారిపల్లి జయప్రకాష్, మాజీ డీలర్ శేఖర్, వెంకటేష్, గాజులవాండ్లపల్లి శేఖర్, గంధం బాలాజీ, చౌడేశ్వరికాలనీ శ్రీనివాసులు, గోవిందప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులకు అవగాహన కల్పిస్తున్న ఆర్లగడ్డ డి.ఎస్.పి



ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కల్పిస్తున్న డి.ఎస్.పి

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో నేడు సూపర్ హిట్ పాతకాలపైన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న సందర్భంగా ట్రాఫిక్ నిబంధన ఆర్లగడ్డ డి.ఎస్.పి ప్రవీణ్ పోలీసులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను వాహనదా రులకు సూచనలు ఇవ్వాలన్నారు. సమావేశానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిగా సహకరించాలన్నారు.

ఎలాంటి అవాంఛన సంఘటనలకు తావు చేయకుండా పూర్తి బాధ్యత పాటించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.